క్లుప్తంగా

జేవీఆర్ ఓసీ మేనేజర్‌కు వినతి

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో బొగ్గును ప్రైవేట్ లోడర్‌తో టిప్పర్ల లోడింగ్ చేసి క్రషర్లలో డంపు చేయడాన్ని వ్యతిరేకిస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యాన ఆదివారం మేనేజర్ దుర్గాప్రసాదరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తాడూరి ఉపేంద్ర చారి, క్రాంతికుమార్, ఎ.చెన్నకేశవరావు, మురళీ, రఫీ, నరేందర్, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామస్తులందరికీ అండగా ఉంటా



మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

వేంసూరు: కందుకూరు గ్రామ పంచాయతీని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపడంతో గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కందుకూరులో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు నివాళి



స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

వైరా: దేశం ఆకలి తీర్చిన హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం వైరాలో ఎంఎస్ స్వామినాథన్ మృతికి పలువురు సంతాపం ప్రకటించారు. తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు, సైన్స్ ఉద్యమ నాయకుడు మల్లెంపాటి వీరభద్రరావు, మాజీ ఎంపీపీ బొంతు సమత తదితరులు విశ్వనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రామారావు, నరసయ్య, పురుషోత్తం, నరసింహారావు, సాంబశివరావు, శ్రీనాద్, నరసింహాచారి, కృష్ణవేణి, మల్లిక, కళావతి పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొణిజర్ల: మధ్యాహ్న భోజన వర్కర్ల వేతనాలు తక్షణమే విడుదల చేసి వారి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కొణిజర్ల మండల కేంద్రంలో నాలుగో రోజు ఆదివారం మధ్యాహ్న వర్కర్లు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అనుమోలు రామారావు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేలు పారితోషికం నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్లు పద్మ, రాములమ్మ, దర్గమ్మ, వెంకటలక్ష్మి, తిరపతమ్మ, శోభ, మరియమ్మ,ఝాన్సీ, మేరీ, సైదమ్మ, బేబీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ శ్రీదేవి

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆదివారం ఎంపీటీసీ పారా శ్రీదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు తన వంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుల పాపారావు, పారా వెంకటమోహన్ బుంగా గోపులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపికలు

కల్లూరు: ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అండర్ -17 ఖోఖో బాలబాలికల జట్లు ఎంపిక ఈ నెల 3,4 తేదీల్లో కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని మినీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9, 10 తరగతులు, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు.. 01-01-2007 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. వారందరూ స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తప్పని సరిగా తీసుకు రావాలని, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు టెన్త్ మెమో జిరాక్స్ కూడా వెంట తీసుకు రావాలన్నారు. 3వ తేదీన బాలికలు, 4వ తేదీన బాలురకు ఎంపికలు ఉంటాయన్నారు.

భారం తీరేదెన్నడో..

- రుణమాఫీ అమలులో జాప్యం
- బ్యాంకుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- పట్టింపు లేని అధికారులు, పాలకులు



ముదిగొండలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్



అమ్మపేటలో సాగుచేసిన మిరపతోట

ముదిగొండ: ఆరుగాలం కష్టించి పంచడించే రైతన్నకు ప్రతీ చోట అగచాట్లు తప్పడం లేదు. దుక్కి దున్ని, ఎరువు వేసి విత్తు పెట్టి, నీరు పెట్టే దాకా రైతన్న నానా తంటాలు పడి పంటలు పండిస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. చివరకు రైతన్నకు పంట చేతికొచ్చే నాటికి ఏదో రూపంలో నష్టాలు చవి చూడాలసిన పరిస్థితి నెలకొంటోంది.

తప్పని వడ్డీల భారం..

గత రెండు, మూడు ఏళ్ల నుంచి కౌలు భూములకు ధరలు పెరగడమే కాక, ఎరువులు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగాయి. నష్టాలను చవి చూడలేక కొంత మంది రైతులు తమ పొలాలను కౌలుకిచ్చి చిరు వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం కౌలు రైతుకు రుణాలు ఇస్తాం,వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని ప్రగల్భాలు పలికిన పాలకులు, అధికారుల మాటలు నీటి మీద రాతలుగా మిగిలాయి. ఇక ఐదారు ఎకరాలు సాగు చేసే రైతులకు వడ్డీల భారం తప్పడం లేదు. బ్యాంకుల్లో తెచ్చిన అప్పులు ప్రతి ఏటా వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేయించుకుంటున్నారు.

పూర్తి స్థాయిలో మాఫీ చేయాలి..

ప్రతి ఎకరాకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సరైన సమయంలో ఒకే దఫాలో రుణాలు ఇంత వరకు పూర్తి స్థాయిలో చేయడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో బ్యాంకుల చుట్టు రైతులు పత్రాలు పట్టుకుని ప్రదక్షిణలు చేస్తున్నారు. కొత్త రుణాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది పత్తి సరిగా పండక మధ్యలోనే దున్ని, మిర్చి వేశారు. మరికొందరు మొక్కజొన్న వేసేందుకు దుక్కులు దున్ని రెడీగా పెట్టుకున్నారు. బావులు, చెరువులు సమీపంలో ఉన్న రైతులు వరి పంటలు వేశారు. ఇవన్నీ పెట్టుబడులను ఎదుర్కొనలేక రైతన్నలు నానా తిప్పలు పడుతున్నాడు. కొంత మంది ప్రయివేటుగా ధళారుల నుంచి రుణాలు తీసుకొని అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని సాగు వివరాలిలా..

ముదిగొండ మండలంలోని 50వేల ఎకరాల భూమి ఉన్నది. దానిలో సాగు చేపట్టే భూమి 38వేల ఎకరాలు, మొత్తం రైతులు 18,683 మంది ఉన్నారు. మండలంలోని వల్లబి, బాణాపురం, ముదిగొండ, మేడేపల్లిలలో ఐఓబీ, యూనియన్ బ్యాంకు, డీసీసీబీ, ఏపీజీవీబీ, ఎస్‌బీఐ బ్యాంకులున్నాయి. వాటిల్లో అన్ని అర్హతలున్నప్పటికీ కౌలు రైతుకు రుణాలు అందించడంలో బ్యాంకు అధికారులు విఫలం చెందారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా కౌలు రైతులకు రుణాలు అందజేయాలని దశల వారిగా రుణమాఫీపై బ్యాంకు అధికారులు, వ్యవసాయాధికారులు రైతులకు సమాచారం ఇవ్వాలని, రూలక్ష రుణమాఫీని అర్హులుగా గుర్తించి రుణాలు మంజూరు చేయాలని రైతులు కోరారు.

రుణమాఫీ చేయలేదు..



నాకు రెండెకరాలు భూమి ఉంది. వల్లబిలోని ఐఓబీ బ్యాంకులో రూ.83 వేలు అప్పుంది. దానికి సంభందించి పూర్తిస్థాయిలో రుణమాఫీ రాలేదు. లిస్టులో నా పేరు ఉందని చెప్పారు. బ్యాంకుకు ప్రతీ రోజు వెళ్లి వస్తున్నా. ఎప్పుడు వస్తదో మరి.

– బోయినపల్లి లక్ష్మీపతి, రైతు, వల్లబి

వడ్డీలు పెరుగుతున్నాయి..



కౌలు భూమి, సొంత భూమిలో పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న పంటలు వేశాను. బ్యాంకుల్లో తీసుకున్న అప్పులకు వడ్డీలు ఎప్పటికప్పుడు చెల్లిస్తూనే ఉన్నా.. కానీ ఇప్పటి వరకూ పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదు. దీంతో రైతులందరూ బ్యాంకుల చుట్టు తిరగాల్సి వస్తోంది.

– జూలకంటి సంజీవరెడ్డి, రైతు, మేడేపల్లి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ముదిగొండ: మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం/ముదిగొండ: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఎర్రుపాలెం మండలంలోని నారాయణపురం క్లస్టర్ బూత్ కమిటీల సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అదే విధంగా ముదిగొండలోని వనంవారికిష్టాపురంలో ఏర్పాటు చేసిన మూడో జోనల్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్రావు, శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మండలాధ్యక్షుడు రమేష్‌బాబు, నాయకులు నాగేశ్వరరావు, దేవేంద్రం, భద్రారెడ్డి, బాబురాంరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వీరబాబు, అంజయ్య, తిరపయ్య పాల్గొన్నారు.

జీఓ కాదు.. డిపాజిట్ చేయండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్

సత్తుపల్లి: ఎన్నికల నోటిఫికేషన్ ముందు దళితులను మోసం చేసేందుకే దళితబంధు డ్రామాలాడుతున్నారని.. చిత్తశుద్ధి ఉంటే జీఓ కాదు.. దళితుల అకౌంట్లలో రూ.10 లక్షల చొప్పున డిపాజిట్ చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ సవాల్ చేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం తగదని.. 60 ఏళ్లలో కాంగ్రెస్ అనేక ప్రాజెక్టులు, రైల్వేలు, రోడ్లు, పేదలకు ఇళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గడిచిన ఐదేళ్లలో గుర్తుకు రాని క్రిష్టియన్ భవన్, అంబేడ్కర్ భవన్, షాదీ ఖానా భవనాలు ఎన్నికల ముందు గుర్తుకు వచ్చాయా అన్నారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ చెన్నారావు, శ్రీనివాసరావు, రామారావు, ఎండీ కమల్‌పాషా, ఇమ్మినేని ప్రసాద్, శ్రీనివాసరావు, భరత్, సత్యం, నరేష్, అప్పారావు పాల్గొన్నారు.

సంభాని చంద్రశేకర్ క్యాంప్ కార్యాలయంలో..

స్థానిక సంభాని చంద్రశేకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు, శివ వేణులు పాల్గొని మాట్లాడారు. దళిత బంధు అంటూ ప్రజలను మాయమాటలతో మోసం చేయొద్దని, ఓటమి తప్పదని తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోళ్ల అప్పారావు, వెంకటేశ్వరరావు, కృష్ణ, కుమారి, సరోజిని, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



మధిర: సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న ఆర్డీఓ గణేష్

వైరా/మధిర/సత్తుపల్లిటౌన్: ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం వంటిదని వైరా తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ పితాని వెంకటేశ్వర్లు, ఆర్డీఓ గణేష్, కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి తెలిపారు. ప్రపంచ సీనియర్ సిటిజన్స్‌డే వేడుకలను ఆదివారం మధిర తహసీల్‌లో, సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓలు మాట్లాడుతూ.. ఓటు విలువ తెలియజేయాల్సిన బాధ్యత సీనియర్ సిటిజన్లపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవరపు నాగేశ్వరరావు, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, యోగీశ్వరరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ పైడిపల్లి సత్యనారాయణ, వయోవృద్ధుల సంఘం నాయకులు లక్ష్మీనర్సింహారావు, గురవయ్య, వీరభద్రరావు, పురుషోత్తం, పుల్లారావు, లక్ష్మీపతిరావు, వెంకటనారాయణ, పద్మావతి, విజయలక్ష్మీ, రిటైర్డ్ ఉద్యోగులు వంగిరి పద్మారావు, వైకుంఠరావు, ఎంఎస్ఆర్ శర్మ, సూర్యనారాయణ, ఎల్ఎస్ రెడ్డి, దుస్సా వెంకటేశ్వర్లు, ఆర్ఐ జానిమియా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం



పాలడుగులో సోనియమ్మ చీరను అందిస్తున్న బాలాజీ, పద్మ దంపతులు

కొణిజర్ల: రాబోవు రోజుల్లో ప్రజాసంక్షేమం అమలు జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సూరంపల్లి రామారావు అన్నారు. మండలంలోని పెద్దరాంపురం గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు గురించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వక్కంతుల నాగార్జున, రచ్చా రామకోటయ్య, కాసిమల్ల భాస్కర్, బానోత్ సైదా, నున్నా భద్రయ్య, బాలమర్తి నరసింహారావు, గోళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సోనియమ్మ సారె పంపిణీ..

వైరా: మండలంలోని పాలడుగు గ్రామంలో వైరా నియోజకవర్గ నాయకుడు బానోత్ బాలాజీ నాయక్ పద్మ దంపతులు ఆదివారం సోనియమ్మ సారె పేరుతో సుమారు 700 మంది మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పథకాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సుధాకర్‌రెడ్డి, మురళి, ఖాసీమ్‌బేగ్, నరిసింహారావు, జానయ్య, వెంకటరమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటల పరిశీలన



మిర్చిపంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కారేపల్లి: మండలంలోని చీమలపాడు, పాటిమీదిగుంపు, బాజుమల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మిర్చి తోటలను ఆదివారం సీపీఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం రైతులతో మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి, లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన మిర్చి పంటలకు గుబ్బరోగం వచ్చి నాశనం అవుతున్నాయని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం మిర్చి తోటలను సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామారావు, సైదులు నాయక్, రవి, కొండలరావు, భావ్‌సింగ్, సర్వయ్య, శోభన్‌నాయక్, భద్రయ్య, బ్రహ్మయ్య, రైతులు కోటి, రాములు, భిక్షపతి, శ్రీను, వెంకన్న, లాలు ఉన్నారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం



కల్లూరు: చిన్నకోరుకొండిలో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర, తదితరులు



తల్లాడ: రామానుజవరంలో సీఎం, ఎమ్మెల్యే ఫ్లెక్సీలతో వినూత్న ప్రదర్శన

సత్తుపల్లిరూరల్/తల్లాడ/కల్లూరు: సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళిత కుటుంబాలకు దళిత బంధు ప్రకటించి, జీఓ జారీ చేయటం పట్ల ఆదివారం సత్తుపల్లి మండలం సదాశివునిపేట, సిద్ధారం, కొత్తూరు, కిష్టారం గ్రామాలలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలకు సర్పంచ్ తుంబూరు సరస్వతి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. సిద్ధారంలో పూలాభిషేకం నిర్వహించారు. అదే విధంగా తల్లాడలోని రామానుజవరంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాల ప్లేకార్డులను చేబూని.. పల్లె ప్రకృతి వనం వద్ద పూలాభిషేకం చేశారు. పినపాకలో.. పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండిలో కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాలల్లో ఉపసర పంచ్ వెంకటేశ్వరరావు, దామోదర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, రమేష్, కృష్ణ, వెంకటేశ్వరరావు, శివకృష్ణ, కృష్ణ, ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు శివపార్వతి, సర్పంచ్ కోటారెడ్డి, జీవీఆర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి, నరేష్‌రాజు, రాము, శ్రీనివాసరావు, రఘు, కృష్ణయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టీఎస్ఎండీసీ సిబ్బందితో వాగ్వాదం

ముదిగొండ: ఆంధ్రాప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో వల్లబికి వచ్చిన టీఎస్ఎండీసీ సిబ్బందితో ఖమ్మం నుంచి వచ్చిన ఇసుక లారీల యజమానులు ఆదివారం వాగ్వాదం చేశారు. ఇసుక లారీలు ఎందుకు పట్టుకుంటున్నారని ఘర్షణ వాతావరణం సృష్టించారు. టీఎస్ఎండీసీ సిబ్బంది లారీ జయమానులు తమతో వ్యవహరించిన తీరును జిల్లా అధికారులకు వివరించారు. అధికలోడుతో లారీలు రావడంతో రహదారులు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఇసుక లారీల యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో లారీ యజమానులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కొండచిలువ హతం

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో శనివారం అర్ధరాత్రి కొండచిలువను చంపారు. గొర్రెలను మేత మేపేందుకు అడవికి వెళ్లిన గొర్రెల పెంపకందారులకు సుమారు 20 అడుగులతో ఉన్నటువంటి కొండచిలువ కనబడడంతో దానిని గ్రామస్తుల సాయంతో హతమార్చారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



శ్రీనివాసరావు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని కాకర్లపల్లిరోడ్ భారత్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నడ్డి శ్రీని వాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా లావుడ్యా చెన్నారావు, కార్యదర్శిగా మస్తాన్, జాయింట్ సెక్రటరీగా చింతల పున్నయ్య, కోశాధికారిగా పద్దం ప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా దారావత్ భద్రి, కోటా రాంబాబు, బాణావత్ శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు.

తుమ్మల వెంటే మేమంతా..



బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు ప్రకటించిన తుమ్మల అనుచరులు, నాయకులు

సత్తుపల్లిటౌన్: తుమ్మల వెంటే మేమంతా ఉంటామని ఆయన అనుచరులు తెలిపారు. ఆదివారం సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్‌హాల్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల నుంచి తుమ్మల అభిమానులు ఏర్పాటు చేసిన సమావేశంలో సుమారు 500 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నీతి, నిజాయతీతో అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే తుమ్మలపై.. కేటీఆర్ అనుచిత వ్యాక్యలు సరికాదన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు గాదె సత్యనారాయణ, డాక్టర్ కూసంపూడి నర్సింహారావు, బండి గుర్నాధరెడ్డి, చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, సోమరాజు సీతారామరావు, అలవాల కరుణాకర్, కందిమళ్ల కృష్ణారావు, రాచూరి గంగరాజు, వెల్ది జగన్మోహన్‌రావు, దేవగిరి అక్కిరెడ్డి, ములకలపాటి విష్ణు, పుసులూరి హనుమంతు, వినుకొండ కృష్ణ, నరేందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీను, రామ్మోహన్‌రావు, అంజిరెడ్డి, ఎం.జగన్నాథం, కొప్పుల నరేందర్‌రెడ్డి, పోట్రు సత్యం, ఖాదర్, మధు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ వేణుమనోహర్‌రావు

చింతకాని: పశువులకు వచ్చే వ్యాధులపై పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ వేణుమనోహర్‌రావు సూచించారు. మండలంలోని లచ్చగూడెం గ్రామంలో పశుధన్ జాగృతి అభియాన్ కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ ఖమ్మం, మామ్నూర్ పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం, రైతు అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పునరుత్పత్తి, దూడల పెంపకం, గర్భకోశ వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, పశుగ్రాసాల సాగు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశువులకు చికిత్స చేశారు. అలాగే గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును తాగించారు. కార్యక్రమంలో పశువైద్య కళాశాల బృందం డాక్టర్ సురేష్ రాథోడ్, డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ పురుషోత్తం, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు డాక్టర్ శ్రీరమణి, జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, గ్రామసర్పంచ్ ఝాన్సీ, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ రామ్‌జీ, డాక్టర్ రాజు, డాక్టర్ జగ్గులాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

చింతకాని: గోవాలో సెప్టెంబర్ 29న జరిగిన జాతీయ యోగా పోటీలో పాల్గొన్న మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన గంటా హేమంత్ సాయి వెండి పతాకాన్ని సాధించాడు. గంటా చిన్న కృష్ణ, త్రివేణి దంపతుల కుమారుడైన హేమంత్ సాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా హేమంత సాయికి గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

లింగాల దేవ కరుణమ్మ మృతికి నివాళి

ఎర్రుపాలెం: కమల్‌రాజ్ మాతృమూర్తి దేవ కరుణమ్మ(70) మృతి చెందడంతో ఆమె మృతదేహాన్ని మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ శిరీష, జెడ్పీటీసీ కవిత, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డిలు సందర్శించి నివాళి అర్పించారు.

గ్రామాల్లో 'స్వచ్ఛత' శ్రమదానం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా పరిసరాల్లో పిచ్చి మొక్కలు తొలగించడం, మురికి నీటిని బయటకు పంపడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పారిశుద్ధ్య పనుల ను చేపట్టారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: అన్నారుగూడెంలో.. కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మమత



సత్తుపల్లిరూరల్: బేతుపల్లిలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ దొడ్డా హైమావతి, తదితరులు



మధిర: శ్రమదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, తదితరులు



వైరా: ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి కోర్టులో శ్రమదానంలో సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి




వైరారూరల్: వల్లాపురం గ్రామంలో..

స్వచ్ఛ భారత్‌కు ఆదర్శంగా అనంతమ్మ



గాంధీ విగ్రహం వద్ద ముగ్గు వేస్తున్న అనంతమ్మ

కల్లూరురూరల్: స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నకోరుకొండిలోని ప్రధాన కూడలిలో గల జాతిపిత విగ్రహం వద్ద శుభ్రం చేయడమే కాకుండా.. కాలాపు చల్లి, ముగ్గులు వేసి గాంధీ సేవలో పరితపిస్తుంది పరిక అనంతమ్మ. దీంతో ఆమెను సర్పంచ్ నామారత్తమ్మ సమక్షంలో సోమవారం ఘనంగా సత్కరించనున్నారు.



చింతకాని: ప్రొద్దుటూరులో..



ముదిగొండ: శ్రమదానం చేస్తున్న మహిళలు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990
వైరా ఐ. రాందాస్ - 98898 81843
రమేష్, ACO - 9059115968
ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
మధిర వీరబాబు - 98498 64638
సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642